విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 29 నవంబరు 2024 8 పేజీలు

నారావారిపల్లెలో స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు పెద్దకర్మ

- నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, టిడిపి నాయకులు

వార్త మెయిన్‌లో

శివాలయాన్ని దర్శించుకొన్న ముఖ్యమంత్రి

2

శ్రీ పద్మావతి అమ్మవారికి

పట్టువస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు టిటిడి ఈవో శ్రీ శ్యామల రావు, జేఈవోలు శ్రీ వీరబ్రహ్మం, శ్రీమతి గౌతమి, సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఆలయ అర్చకులు, అది కారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు.

2

గ్రామాల్లో... ఎన్నికల చిచ్చు

- నువ్వా.. నేనా అంటూ మొదలైన పోటీలు
- ఆయకట్టు ఎన్నికలకు జయభేరి
- జెండా మోసిన వారికి పదవులు రావడం లేదంటూ అలకలు
- డీవిసత్రంలో కూటమిలో వర్గపోరు
- అదిష్టానం నిర్ణయం కోసం ఎదురుచూపు

విశాలాంధ్ర -దొరవారిసత్రం: తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించిన తరువాత జరుగునున్న మొదటి ఎన్నికలే నీటి పారుదల సంఘాల అధ్యక్షుల ఎన్నికలు. ఈ ఎన్నికలు పోటీ లేకుండా అన్ని పంచాయతీలలో అన్ని నీటి పారుదల సంఘాల అధ్యక్షులు పదవులను టిడిపి నాయకులు ఏకగ్రీవం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే వైఎస్ఆర్‌సీపి, కాంగ్రెస్ తదితర నాయకులు కనుమరుగయ్యారు.

2లో

మహాత్మ జ్యోతిబాపూలేకు కలెక్టర్ నివాళి

వార్త 2లో

పెండింగ్ జీతాలు చెల్లించాలి : సిపిఐ

విశాలాంధ్ర - తిరుపతి : రుయా హాస్పిటల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు రుయా హాస్పిటల్ పరిపాలన భవన్ ముందు నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ హాస్పిటల్ ఆవరణమును పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లిం చకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో రాయ లసీమకి తలమానికంగా ఉన్న ఈ హాస్పి టల్‌కు వందల మంది

2

శివాలయాన్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం నారావారి పల్లి సమీపం లోని శేషాపురం శివాలయాన్ని కుటుంబసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు పూర్ణకుంభంతో స్వాగతించి దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.

గ్రామాల్లో ఎన్నికల చిచ్చు

(మొదటి పేజీ తరువాయి) దీంతో తెలుగుదేశం పార్టీకి మరో పార్టీ పోటీ లేకపోవడంతో కూటమి నేతల వర్గపోరుతో గ్రామాల్లో నువ్వా నేనా అంటూ పోటీలు మొదలయ్యాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మం డల పరిధిలోని 36 చెరువులకు ఆయకట్ట నీటి పారుదల సంఘాల అధ్యక్షులకు పోటీ జరగనుంది. అయితే ఈ 36 చెరువుల క్రింద 9,518.77 ఎకరాల సాగు భూమి ఉంది. ఈ సాగుకు 5,200 మంది రైతులు ఈ చెరువుల క్రింద ఉన్నారు. ఈ చెరువులకు ఎన్నికలు జరిపించటకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

గ్రామాల్లో మొదలైన వర్గపోరు...: డిసెంబరు 8వ తేదిన జరిగే ఆయకట్ట పారుదల సంఘాల అధ్యక్షుడు పదవికి గ్రామాల్లో నువ్వా నేనా అంటూ తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్యనే పోటీ నెలకొంది. ముఖ్యంగా డీవిసత్రం మండలంలోని కల్లూరు, పూలతోట, తనయాలి, వెదరుపట్టు, అనేపూడి, మీజూరు, తల్లంపాడు తదితర గ్రామాల్లో పోటీ కోసం సన్నహాలు చేస్తున్నారు. అయితే గతంలో పార్టీ కోసం ఎన్నో అవమానాలు, కేసులకు భయపడకుండా పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కనపెట్టి కొత్తగా పార్టీకి వచ్చిన వారికి తెలుగుదేశం పార్టీ నేతలు ప్రధాన్యత ఇస్తున్నారని పలువురు అరోపిస్తున్నారు. దీనికి తోడు మండలంలో టిడిపిలో రెండు వర్గాలు ఏర్పాడి గ్రామాల్లో ఎన్నికల రగడ ప్రారంభమైంది. ఏమైనా తెలుగు దేశం పార్టీలోనే రెండు వర్గాలుగా గ్రామాల్లో నాయకులు పోటాపోటీగా ఉన్నారు. అయితే గ్రామస్థాయిలలో ఈ వర్గపోరు రోజు రోజుకి తారాస్థాయికి చేరుతుందని పలువరు అంటున్నారు. వర్గంలో ఉన్న వారు పోటీలు పాల్గొంటే 36 చెరువులు ఏకగ్రీవం అయ్యే పరిస్థితి లేదని పలువరు ఆరోపిస్తున్నారు. ఈ ఎన్నికలలో అసలైన దేశం నేతలకు న్యాయం జరగునా... లేదా వేచి చూడాలని పలువరు అంటున్నారు.

పట్టువస్త్రాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి) అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరిలో ఒకరిగా అమ్మవారి దర్శనం చేసుకునే నేను, పట్టు వస్త్రాలు సమర్పించే ఘటనలను టీవీల్లో చూడడం, పత్రికల్లో చదవడమో చూశా, ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం రావడం తల్లిదండ్రుల పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా, ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయకుడికి రుణపడి ఉన్నానని అన్నారు, గురువారం రోజున తిరుమలలో శ్రీవారి నేత్ర దర్శనం చేసుకోవడం, అదే రోజున శ్రీ పద్మావతీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో మెరుగైన మార్పులు తీసువచ్చేలా చర్యలు చేపట్టామని మీడియాతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టీటీడీ అన్ని వసతులు కల్పించిందన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవిందరాజన్, విజివో శ్రీమతి సదాలక్ష్మి, ఏవీఎస్వో వై.సతీష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలేకు కలెక్టర్ నివాళి

విశాలాంధ్ర - తిరుపతి : మహాత్మా జ్యోతి బాపూలే వర్ధంతి సందర్భంగా నేడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాం జలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... మహా రాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూ లనతో పాటు మహిళో ద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహ నీయుడని కొనియాడారు.ఈ దేశానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశం గర్వించదగ్గ సంఘ సంస్క ర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారని అన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని అన్నాడు. వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడనీ అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే వ్యతిరేకించారని అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజాన్ని కాంక్షించాడని అన్నారు. జ్యోతిబా పూలే ఆదర్శనీయుడు, చిరస్మరణీయుడు అని మనం అందరం ఆయన అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి : సిపిఐ

(మొదటి పేజీ తరువాయి) రోజులు రోజువారిగా వస్తుంటారని ఇటు వంటి హాస్పిటల్ను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు మాత్రం ఎటువంటి ఉద్యోగ భద్రత కూడా లేదని అన్నారు. కాంట్రాక్టర్ పై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ అతని తొలగిం చడానికి అధికార యంత్రాంగం ఏ ఒక్క చర్య కూడా తీసుకోలేదని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాలుగా ఈఎస్ఐ కార్మికులకు చెల్లించక పోయిన అధికారులు ఏమాత్రం కూడా పట్టించుకో లేదని అందుకు కారణం కాంట్రాక్టర్ అధికారులకు ఇస్తున్న మామూళ్లు కారణం కాదా అని తెలియజేశారు. ఎన్ని ఆరోపణలు వస్తున్న ప్పటికీ ఆ కాంట్రాక్టర్‌ను కొనసాగించడానికి కూడా ఇది నిదర్శనం అన్నారు. ఏ మాత్రం అధికారులకు కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే కాంట్రాక్టర్ మెడలు వంచి పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇప్పించాలని, అదేవిధంగా ఈఎస్ఐ పెండింగ్లో ఉన్న డబ్బులు మొత్తం కట్టించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పోరాటానికి రూపకల్పన చేస్తామని అధికారులకు హెచ్చరిక జారీగా చేశారు. రుయా హాస్పిటల్ పరిధిలో కాంట్రాక్టర్ల విషయంలో కలెక్టర్ గారు కూడా చొరవ తీసుకొని కాంట్రాక్టర్ పై, తప్పుడు పనులకు అలవాటు పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కే వై రాజా, యన్ శివ, వైయస్ మనీ, సిహెచ్ శివకుమార్, గోవిందస్వామి , ఎం శ్రీనివాసులు, అల్లా బక్షు పారిశుద్ధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రఘురామ కృష్ణం రాజుకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకి సాదర స్వాగతం లభించింది నారావారిపల్లి లో గురువారం జరుగుతున్న మాజీ ఎమ్మెల్యే దివంగత నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలకు హాజరయ్యేం దుకు హైదరాబాదు నుంచి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఇండిగో విమానంలో రేణిగుంట అంతర్జా తీయ విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ , రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు , పలువురు నాయకులు పుష్ప గుచ్చాలతో సాగర స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మరి కొంతమంది అధికారులు త్వరలో అరెస్టు అవుతారని,నన్ను అక్రమంగా అరెస్టు చేసిన విజయ్ పాల్ నాపై దురుసుగా ప్రవర్తిం చారని పేర్కొన్న ఎవరు స్పందించలేదన్నారు.కోర్టులో ఈ రోజు వాస్తవాలు బయట పడుతున్నాయని ఐజి సునీల్ కుమార్ తన ప్రైవేటు సిబ్బందితో నా పై దాడి చేయిం చారన్నారు. ఆ వివరాలు కూడా త్వరలోనే బయటకు వస్తాయని తెలిపారు. సునీల్ కుమార్ రాష్ట్రం, దేశం విడిచి పోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఐ జి సునీల్ కుల ధ్రువీకరణ పత్రం పైన కూడా నాకు అనుమానాలు ఉన్నాయన్నారు. వాటి మీద కూడా విచారణ జరపాలని కోరారు. ప్రస్తుతం సిఐడి విచారణ ట్రాన్స్పరెంట్ గానే ఉందన్నారు. సుప్రీం కోర్ట్ విచారణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు.

రైల్వే గేటు మూసివేత

- ఊరందూరు మార్గంలో రహదారి కష్టాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు మార్గంలో వెళ్లే ప్రజలు రహదారి కష్టాలు అనుభవిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్లు వద్ద రైల్వే గేటు మరమ్మతు పనులు జరుగుతున్నాయి. రైల్వే అధికారులు పాత పట్టాలను తొలగించి కొత్త వాటిని అమర్చుతున్నారు. దీనివల్ల రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం ఏర్పడుతోంది. కొత్త పట్టాలను ఏర్పాటు చేస్తుండడం వలన శ్రీకాళహస్తి నుంచి పంగూరు మార్గంలో వెళ్లే గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా ఊరందూరు రెవెన్యూ లోని కర్మాగారాల వారు కూడా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రద్దీగా ఉండే ఈ మార్గం రైల్వే పట్టాల మార్పు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే గేటు మూసి వేయడం వల్ల రైల్వే వంతెన కింద నుంచి వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ మార్గంలో బస్సులు, లారీలు, భారీ వాహనాలు వెళ్ళడానికి వీలు లేకుండా ఉంది. ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు అతి కష్టం మీద వెళుతున్నాయి. వంతెన కింద భాగంలో వర్షం నీళ్లు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. ప్రత్యామ్నాయ రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయకనే అటు రైల్వే అధికారులు, ఇటు రోడ్ల భవనాల శాఖ అధికారులు గేటు మూసివేయడంతో ప్రజలు కష్టాలు పడుతున్నారు. ప్రతిరోజు ఈ మార్గంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తుంటాయి. ఆర్టీసీ బస్సు ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వచ్చి వెళుతుంటారు. ఏర్పేడు మండలంలోని పలు గ్రామాలకు, వెంకటగిరికి వెళ్లడానికి ఈ దారి ఎంతో ఉపయోగంగా ఉంది. ఊరందూరు సమీపంలో ఉన్న కర్మాగారాల వారు తమ ఉత్పత్తులను ఇతర ప్రాం తాలకు పంపడానికి, ముడి సరుకులు తీసుకురా వడానికి ఈ మార్గం ఎంతో అనుకూలం. రైల్వే గేటు మూసివే యడం వల్ల ఏర్పేడు నుంచి లేదా వెంకటగిరి మీదుగా వాహనాలు వస్తున్నాయి. కొన్ని వాహనాలు కొత్త ఫ్లై ఓవర్ మీదుగా వస్తున్నాయి. డిసెంబర్ ఒకటో తేదీ వరకు గేటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. రోడ్లు భవనాల శాఖ అధికారు లు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రైల్వే వంతెన కింద నుంచి వెళ్తున్న దారిని మరమ్మతు చేస్తే వాహనాల రాకపోకలకు కొంతవరకు అనుకూ లంగా ఉంటుంది.

తహసీల్దారు లక్ష్మీనారాయణకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణను గురు వారం సీనియర్ న్యాయవాది కేవీ రమణయ్య ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించి, శివయ్య ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దావల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామచంద్రయ్య, పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన **శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెండ్** బ్రాంచ్ మేనేజర్, తిరుపతి బ్రాంచ్ వారి సూచనలమేరకు ఇచ్చిన బోగట్టా ప్రకారం చిత్తూరు జిల్లా, శ్రీ రంగరాజ పురం మండలం & నరసింహరాజపురం పోస్ట్, గొపయ్యగుంట గ్రామంలో కాపురం ముండు లేట్ బల్లా శ్రీనివాసులు నాయుడు కుమారుడు బి.దేవరాజులు నాయుడు మరియు బల్లా శ్రీనివాసులు నాయుడు కుమార్తె కె. పరిమళ, భర్త కె. నాగభూషన్‌లకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్స్ నెం. 2801/1995 తేది:28-03-1995 స్థిరాస్తికి సంబంధించిన లింక్ డ్యాకుమెంట్స్ దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు డాక్యుమెంట్స్ ద్వారా బి. దేవరాజులు నాయుడు, బి. సావిత్రమ్మ ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రి.డి., కార్వేటినగరం సబ్.డి., శ్రీరంగరాజపురం మండలం, నెం.57, శ్రీరంగరాజపురం గ్రామ లెక్కదాఖలా సర్వేనెం. 38లో డోర్ నెం. 8-8, ఈ మధ్య తూర్పు - పడమర : 15 అ॥లు, ఉత్తరం - దక్షిణం : 45అ॥లు, ఇందుకు సరియగు 675 చ॥అ॥లు లేక 75 చ॥గ॥లు.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్,కుమ్మరితోపు,తిరుపతి. Cell: 9440259259

పేరు మార్పు బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, నా కక్షిదారుడు "శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆలయ వగైరా భవనము ట్రస్ట్" తిరుపతి, (రిజిస్టర్ నెంబర్ 7/1962, PAN No. AACTS9408C) వారి పేరును ట్రస్టు బోర్డు ఏకగ్రీవ తీర్మానము తేదీ 5-01-2023 మేరకు ప్రస్తుతము **"తిరుపతి శ్రీ త్యాగరాజస్వామి కల్చరల్ ట్రస్ట్"** గా మార్చబడి తదనుగుణంగా సొసైటీస్ రిజిస్ట్రార్, చిత్తూరు వారు 11-08-2023వ తేదీన సవరించి, ఆమోదించినారు. ఈ విషయమై ప్రజలు ఎవరికైనను అభ్యంతరము ఉన్న యెడల ఈ దినము నుండి 15 రోజులలోగా తమ అభ్యంతరములను రాతపూర్వకముగా క్రింది అడ్రసు కు తెలియజేయగలరు. అటుల లేనియెడల సదరు సవరణ పై ఎటువంటి అభ్యంతరములు లేవని భావించగలము.

ఎగ్జిక్యూటివ్ చైర్మన్
తిరుపతి త్యాగరాజస్వామి కల్చరల్ ట్రస్ట్
38 KT రోడ్డు, తిరుపతి

ఇట్లు
కొత్తపల్లి అజయ్ కుమార్, న్యాయవాది
7-3-102 RS మాడా వీధి, తిరుపతి

బాల్య వివాహ రహిత సమాజం నిర్మిద్దాం

- ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహ రహిత సమాజం నిర్మిద్దామని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కేవీబీపురం మండలాల్లోని 50 గ్రామాల్లో 2,350మంది ప్రజలు ప్రతిజ్ఞ చేశారన్నారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే బాల్య వివాహాల గురించి 2006లో పత్రికలు వెలుగులోకి తెచ్చాయన్నారు. నాడు శ్రీకాళహస్తిలో ప్రారంభమైన ఉద్యమం నేడు దేశ వ్యాప్తంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ ముక్త్ భారత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రగతి సంస్థ 2023-24లో సుమారు 120 బాల్య వివాహాలను ఆపిందన్నారు. ఇందుకు తమకు చాలా మంది సహకారం అందించారన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న 250కి పైగా ఎన్జీవోల జాతీయ కూటమిలో ప్రగతి సంస్థ కూడా ఒకటి అని కేవీ రమణ చెప్పారు. కేంద్ర మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి ప్రారంభించిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారానికి ప్రగతి సంస్థ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తాము ప్రారంభించిన ప్రచారం నేడు దేశవ్యాప్త ఉద్యమం కావడం గర్వంగా ఉందన్నారు. ఇక ఈ సమావేశంలో ఏర్పడు మండలం కృష్ణగిరి కాలనీకి చెందిన బాల్యవివాహ బాధిత మహిళ శైలజ మాట్లాడుతూ... ఈ సామాజిక నేరాన్ని అంతమొందించాలన్న ప్రభుత్వ సంకల్పం హర్షణీయమన్నారు. తనకు 16ఏళ్ల వయసులో ఇష్టం లేని పెళ్లి చేశారని.. ఇద్దరు ఆడపిల్లలు పుట్టారని లింగ వివక్షత చూపుతూ భర్త తనను మానసికంగా, శారీరకంగా చాలా బాధ పెట్టి విడాకులు ఇవ్వాలని ఒత్తిడి చేశారన్నారు. దీంతో తాను ప్రగతి సంస్థని సంప్రదించానన్నారు. ప్రగతి సంస్థ తన పరిస్థితి చూసి తనకు కావలసిన వసతులు కల్పించి... మధ్యలో ఆగిపోయిన చదువును వారి సొంత ఖర్చులతో చదివించారన్నారు. ఓపెన్ లో పదవ తరగతి పరీక్ష రాయించి, టైప్ రైటింగ్, కంప్యూటర్ విద్యను నేర్పించారన్నారు. ప్రగతి సంస్థ సహకారంతో నేడు తాను సమాజంలో ఇద్దరు ఆడపిల్లలతో ధైర్యంగా జీవనాన్ని కొనసాగిస్తున్నన్నారు. తనలాగే ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని శైలజ కోరుకున్నారు. ఈ సమావేశంలో విన్స్ డైరెక్టర్ మీరా, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు మధు కుమార్, మల్లిఖార్జున పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు కూడలిలో గురువారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... పేదల ఆకలి తీర్చడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 20 వారాలుగా ఈ అన్నదానం చేస్తున్నామని... భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతిరామ్, పేట చిరంజీవి , హేమంత్ కుమార్, తేజ, దినేష్, హరి, ఉదయ్, లక్ష్మణ్, రమణ యాదవ్, మహేష్,ముని ప్రతాప్ యాదవ్, మనీ, దినేష్ , గరిక సురేష్, కొప్పాల వెంకటేష్, గంధం శీను, వెంకటేష్, సాయి, ముని చంద్ర, మురగయ్య, సూరిబాబు, వీర మహిళలు రాజ్యలక్ష్మి, కవిత, లక్ష్మి, పేట శారద, నారాయణ గాయత్రి, శకుంతల, బత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన ఆరోగ్యానికి చేటు

విశాలాంధ్ర-పెనుమూరు: బహిరంగ మలవిసర్జన ప్రజల ఆరోగ్యానికి సేటు అని జిల్లా ఐఇసి కన్సల్టెంట్ శాంతి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం పెనుమూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్ల పై అవగాహన కార్యక్రమాన్ని నినాదాలతో వర్తించారు. అనంతరం విద్యార్థుల చేత మానవహారాన్ని ఏర్పాటు విద్యార్థుల్లో అవగాహనని అవగాహన అవగాహనాన్ని పెంచిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల కోఆర్డినేటర్ మోతిలాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మరియు టీచర్స్ పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో మహిళకు రక్తదానం అందించిన మెగా అభిమానులు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: ప్రాణాపాయస్థితిలోని మహిళకు రక్తదానంతో ఆపద్బాంధవులయ్యారు ఆ మెగా సేవకులు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న సూళ్లూరుపేటకు చెందిన మహిళకు అత్యవసరంగా రెండు యూని ట్లు రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించారు. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షులు మా భాష అతను బంధువులు కోసం సూళ్లూరుపేట చిరంజీవి సేవా సంఘం మా భాషను సంప్రదించగా వెంటనే స్పందించి ముగ్గురు రక్తదాతలను ఏర్పాటు చేయడం జరిగింది ఉదయాన్నే చెన్నైకి బయలుదేరి వెళ్లి వాడపల్లి విజయ హాస్పిటల్ కు వెళ్లి చిరంజీవి సేవా సంఘం సభ్యులు నాగరాజు, చెంచుబాబు, రక్తదానం చేయడం జరిగిందని మాభాష తెలిపారు.చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మా భాష మాట్లాడుతూ భారతీయ చలనచిత్ర రంగంలో తిరుగులేని కథానాయకుడిగా నటనకే పరిమితం కాకుండా సేవాకార్యక్రమాల్లో తనకంటూ ఉన్నతమైన ప్రత్యేకతను చాటుకున్న ఆపద్బాంధవుడు మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా చేస్తున్నామన్నారు. ఏ ఒక్కరికి కూడ రక్తం అందకుండా ఎవరు ఇబ్బంది పడకూడదని మావంతు బాధ్యతగా వెళ్లి దానం చేయడం జరుగుతుందని వెల్లడించారు.తాను పిలవగానే వచ్చి రక్తదానం చేసిన రక్త దాతలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాని కృతజ్ఞతలు తెలియజేశారు . రక్తదాన కార్యక్రమంలో రేవంత్, కూడ పాల్గొన్నారు. రక్తదానం మనందరి బాధ్యత రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

శాస్త్రోక్తంగా మండల అభిషేకం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో వెలసిన ఏడుగంగమ్మల ఆలయంలో గురువారం మండల అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు చేశారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. పలువురు భక్తులు ఈ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో భూ ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, పౌరోహితుడు అర్ధగిరి స్వామి, సూపరింటెండెంటు రవి, అనుబంధ ఆలయాల ఇన్ ఛార్జి లక్ష్మయ్య, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కార్తీకమాసం పురస్కరించుకుని స్వర్ణముఖి నదిలో జలహారతి ఇస్తున్నందున ఈ నెల 30వ తేదీ శనివారం ముక్కంటి ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జలహారతి రోజున రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు యథావిధిగా ఉంటాయన్నారు. ఆర్జిత సేవలు రద్దు విషయం భక్తులు గుర్తించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముక్కంటి ఆలయ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో గురువారం వన భోజనాలు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల భరద్వాజతీర్థంలో ఈ వన భోజనాల కార్యక్రమం జరిగింది. ఆలయ సిబ్బందికి, పట్టణ వాసులకు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు స్వయంగా భోజనం వడ్డించారు. కార్తీక వనభోజనాల ప్రాముఖ్యతను గురించి ఆలయ పండితులు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ముక్కంటి భక్తులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

రేపు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ శనివారం సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు తొట్టంబేడు ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబరు నెల 1వ తేదీ ఆదివారం వస్తున్నందున ఒక రోజు ముందుగానే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇది గమనించి లబ్దిదారులు అందరూ సచివాలయ సిబ్బందికి అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు.

జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

- వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన పోరాటాల ఫలితంగానే నేడు బలహీన వర్గాలకు సామాజికపరంగా కొంత మేరైనా హక్కులు లభిస్తున్నాయన్నారు. బలహీన వర్గాలకు పూర్తి స్థాయిలో రాజ్యాంగంలో పొందు పరచిన హక్కులు లభించాలంటే పూలే బాటలో నడవాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం బలహీన వర్గాలు మొత్తం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునితిరుమలయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి. చెంచయ్య, గణిత ఉపాధ్యాయులు మునీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు మస్తాన్ రావు, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, జయసింహ, ఢిల్లీ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని బూడిద పల్లి గ్రామంలో మండల ప్రధాన వైద్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలు మరియు ప్రైమరీ స్కూల్ పిల్లలకు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చిన్నతనంలో వచ్చు చర్మవ్యాధులు చెవిలో చీము/ వాపు కంటి సమస్యలు అలాగే పంటి సమస్యలు వినికిడి సమస్యలు మాటల్లో నేర్చుకోవడంలో ఆలస్యం రక్తహీనత విటమిన్ ఏ లోపం తీవ్ర పోషకాహార లోపం అయోడిన్ లోపం ఇటువంటి వాటికి ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేసి విద్యార్థులకు కావలసిన సలహాలు సూచనలు ఇచ్చారు. వీరి వెంట అంగన్వాడీ సిబ్బంది ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలుర గురుకులంలో పూలే వర్ధంతి

విశాలాంధ్ర-సత్యవేడు: మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలను గురువారం స్థానిక ఎంజెపిబి బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ జ్యోతిబాపూలే భారతదేశంలో బాలిక విద్యను ప్రోత్సహించి, సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలను నడిపిన సంఘసంస్కర్త అని తెలిపారు. పూలే జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

ముందున్నాయి మంచి రోజులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజక వర్గం జేసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని గురువారం పుష్పగుచ్ఛంతో, మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా రాకేష్‌తో జగన్మోహన్ రెడ్డి కొన్ని సూచనలు సలహాలు అందించారు. కూటమి ప్రభుత్వం సూపర్ ఆరు సంక్షేమ పథకాలపై ప్రశ్నలతో స్పందించాలన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటుపై వైఎస్ఆర్సిపి నాయకులు ప్రశ్నించే దోరణి ముందుకు వెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాలపై ప్రశ్నిస్తున్న వారిని పై తప్పుడు కేసులు పెట్టడం, రాష్ట్రంలో మహిళలకు బాలికలకు రక్షణ రక్షణ కరువైందన్నారు. నియోజకవర్గంలో నిబద్ధతతో ప్రతిఫలం ఆశించకుండా క్రమశిక్షణతో పని చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో యువ నాయకత్వాన్ని బలోపేతం చేపడుతుందన్నారు. రానున్న రోజులలో మంచి రోజులు రాబోతున్నాయని భరోసా ఇచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు నేటి యువకులు పునాదిరాళ్లుగా నిలబడాలని పిలుపునిచ్చారన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర-సత్యవేడు: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టాస్క్ ఫోర్స్ జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీనివాసులు కోరారు. గురువారం మండల పరిధిలోని అంబాకం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను వివరించారు. పలువురు గర్భవతులకు ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దీంతో పాటు చిన్నారులు అనారోగ్యాల గురి కాకుండా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో పలు రికార్డులను పరిశీలించారు. మదనంజేరిలో జరుగుతున్న ఎఫ్‌పి కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదనంతరం డిటిఎఫ్ సమావేశం నిర్వహించి అబ ఐడి, ఆర్సిహెచ్, ఎన్ఆర్సిఎం తదితర కార్యక్రమాల ప్రగతిపై దాసుకుప్పం, చిన్నపాండూరు పీహెచ్సీ వైద్య సిబ్బందికి సంబంధించి సచివాలయం వారిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గుణశేఖర్, ఎస్ఓ నాగేంద్ర కుమార్, సూపర్వైజర్ నరేష్ బాబు, డిపిఒ ప్రకాష్, ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండెలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునితిరుమలయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య, గణిత ఉపాధ్యాయులు మునీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు మస్తాన్ రావు, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, జయసింహ, ఢిల్లీ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగిన రోడ్డు పనులు పున: ప్రారంభం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ఎన్నికల కారణంగా పట్టణ బజార్ వీధిలో కూరగాయల మార్కెట్ వద్ద నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. రోడ్డు సమస్యలపై స్థానికులు అనేకసార్లు కమిషనర్‌కి ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య వెంటనే స్పందించారు. ప్రజల ఆకాంక్షలను ఆలకించిన కమిషనర్ పనులు పునర్ ప్రారంభించి సమస్యను తక్షణమే పరిష్కరించారు. చిన్నయ్య తక్షణ చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-పుంగనూరు: భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు నరసింహులు ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా ఆయన విగ్రహమునకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో పోరాటం చేయడం జరిగిందని అంతేగాక సమాజంలో ఉన్న అసమానతులను తొలగించడం కోసం అనేక ఉద్యమాలను చేపట్టిన మహానుభావుడన్నారు. బడుగు బలహీన వర్గాలకు అక్షరాభ్యాసం నేర్పించడం కోసం తన సతీమణి పార్వతి జ్యోతి రావు పూలేను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆమె అనేకమంది పేదలకు విద్యాభ్యాసం నేర్పించి రాష్ట్రంలో బడుగులకు మంచి గౌరవాన్ని పొందే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన పోరాటాలను సిద్ధాంతాలుగా భావించి ఆనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా పాలన సాగించడం జరిగిందన్నారు అనేక సంక్షేమ కార్యక్రమాలను జ్యోతిరావు పూలే గుర్తుగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాంటి మహనీయుడు వర్ధంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆశయాలతోనే మేమంతా రాజకీయాలు రాణిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ అయూబ్ ఖాన్ గంగులప్పా కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి

విశాలాంధ్ర-రేణిగుంట: మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా గురువారం రేణిగుంట రమణ విలాస్ సర్కిల్లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ సంఘర్షణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి శీను ఆచారి, ప్రచార కార్యదర్శి వేలాయుధం సుబ్రహ్మణ్యం రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు నక్క భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీఆర్ రావణన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

దళిత మహిళపై యువకుడు దాడి.. పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలో ఓ యువకుడు దళిత మహిళపై దాడి చేసినట్లు సదరు మహిళ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసు ఫిర్యాదులో పేర్కొన్న సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దళిత మహిళ అయిన తనపై దాడి చేశారని కాకర్ల శ్యామల గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దిగువ వీధికి చెందిన గురు కుమార్ తన కుమార్తెను ఏడాదిన్నర క్రితం వేధించిన సంఘటనతో అప్పటినుంచి మా కుటుంబం పై కక్ష పెంచుకున్న గురుకుమార్ గురువారం ఉదయం తాను పొలం పనులు చేసుకుని ఇంటికి వస్తున్న సమయంలో తనను అడ్డగించి రాయితో కొట్టాడని శ్యామల ఇంటికి వెళ్లే లోపల ఆమె ఇంటికి వెళ్లి కుమార్తె పై దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. నా కుమార్తెను గురుకుమార్‌కు అప్పగించని పక్షంలో తనను తన కుమార్తెను అంతమొందిస్తానని హెచ్చరించినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న ముస్లిం మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నారా లోకేష్ ఆదేశాల మేరకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సూచన మేరకు గురువారం గేట్ పుత్తూరు ఆరో వార్డు నందు ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం నందు మాజీ పట్టణ అధ్యక్షులు డిఎస్ గణేష్, మైనార్టీ నాయకులు నగరి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు ఎ.రఫీ అహమ్మద్, గేట్ పుత్తూరు గేట్ మసీదు మస్జిద్ ఏ ముఖద్దస్ ముతవల్లి మహమ్మద్ గౌస్, నగరి నియోజకవర్గ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎద్దుల హుస్సేన్, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే.షబ్బర్, నగరి నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.హమీద్ భాషా, పట్టణ నగరి నియోజకవర్గం మైనారిటీ అధికార ప్రతినిధి చాను, బాబు ఎస్.నజీర్ యూనస్ అమీర్ భాష, షకీల్, రసూల్ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మరియు సంక్షేమ వసతి గృహాలలో గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లో వార్డెన్ సింగమాల రామయ్య జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థుల చేత నివాళులర్పించారు. ఇందులో భాగంగా విద్యార్థుల పైన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసారన్నారు ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు విద్యార్థులు చరిత్రకారుల గురించి చదవాలి చదువుకోవాలన్నారు.

బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యను పరిష్కరించిన డాక్టర్ గురుమూర్తి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట బీసీ హాస్టల్లోని విద్యార్థులు కలుషిత నీళ్లు తాగి రోగాల బారిన పడుతున్నట్లు విద్యార్థులు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. విద్యార్థుల దయనీయస్థితిని గుర్తించి వెంటనే రేణిగుంట బీసీ సంక్షేమ వసతి గృహమునకు రక్షిత మంచినీటి పథకానికి రూ.2.50 లక్షలు ఎంపీ నిధుల నుండి కేటాయించారు. ఇప్పుడు ఆ పనులన్నీ పూర్తి అవ్వడంతో రక్షిత మంచినీటిని అందించడానికి ముందుకొచ్చి నిధులు మంజూరు చేసిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదుకు శ్రీకారం

విశాలాంధ్ర-తొట్టంబేడు: రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గురువారం సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మొదట వారు తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్దకన్నలిలో రెడ్డి కులస్తుల వద్ద సభ్యత్వం తీసుకున్నారు. ఈ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంచురెడ్డి, కన్నలి గ్రామంలోని రెడ్డి సోదరులు, రెడ్డీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాత్మ పూలే ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

విశాలాంధ్ర-తిరుపతి: దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటుపడ్డ మహాత్ముడు జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు అన్నారు. గురువారం పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని బాలాజీ కాలనీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ అంటరానితనం వేళ్ళూనుకుని ఉన్న తరుణంలో పూలే దీనికి వ్యతిరేకంగా ఒంటరిగా పోరాటం సాగించారని అన్నారు. ఆ మహానుభావుని స్ఫూర్తితో నేడు కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చివరి వరకు పోరాడిన యోధుడు పూలే అని కొనియాడారు. సమాజంలో నాడు అంటరానితనానికి వ్యతిరేకంగా, మహిళల విద్య కోసం తుది శ్వాస వరకు ఆయన పోరాటం చేశాడని చెప్పారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి పాలకులు పూలే ఆశయాల సాధనకు కృషి చేస్తామని చెబుతూ దగా చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఉన్న పరిస్థితుల్లో నేడు కొంత మార్పు తప్ప పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ పూలే ఆశయాలకు కట్టుబడి ముందుకు సాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, డి సి సి జిల్లా ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బిరాల లోకేష్ రెడ్డి, పిసిసి ఎస్సి విభాగం కోఆర్డినేటర్ బోయన నరేంద్ర, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

- చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అనే చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరంపై పిసిపిఎన్‌డిటి చట్టంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రా ప్రియేట్ అథారిటీ సభ్యులతో సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అనే చట్టాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా కొన్ని స్కానింగ్ సెంటర్ లవారు గర్భిణీ స్త్రీకి లింగ నిర్ధారణ చేసి అబార్షన్‌కు కారకులవుతున్నారని దీనిని రూపు మాపేందుకు డెకాయ్ ఆపరేషన్లు తప్పక చేపట్టాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు డెకాయ్ ఆపరేషన్లు ద్వారా లింగ నిర్ధారణ చేసినట్లు స్కానింగ్ సెంటర్ల వారిని పట్టిస్తే లక్ష రూపాయలు బహుమానం ఇస్తానని, అలా జిల్లాలో ఐదు మందికి ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఆశా కార్యకర్తలు వినియోగించుకోవాలని తెలిపారు. తద్వారా లింగ నిష్పత్తిని సమానం చేద్దామని తెలిపారు. లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరం ప్రభుత్వ ఆదేశాల నిబంధనలకు లోబడి స్కానింగ్ సెంటర్లు నడవాలని కోరారు. లేనియెడల చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ శిరీషతదితరులు పాల్గొన్నారు.

పూలేకు సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం నాయకులు నివాళి

విశాలాంధ్ర-నాయుడుపేట: మహాత్మ జ్యోతిరావు పూలే 138వ వర్ధంతి సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం పైన పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కుల కోసం పోరాడి, మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ రామయ్య, వినుకొండ ధనంజయ, శివ, బాలాజీ, రాము, ఎస్.కె షరీఫ్ ముత్యాలయ్య, పెనకూర్ వినోద్, శేఖర్, రవి, షేక్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడుకి నివాళులర్పించిన గాలి గోపీనాథ్

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు కర్మక్రియల సందర్భంగా నారావారిపల్లెలో ఆయన చిత్ర పటానికి తడుకు సర్పంచ్ పి.వెంకటేష్ అలియాస్ బొబ్బిలి యాదవ్, ఐటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాలి గోపీనాథ్, కెబీఆర్ పురం మాజీ వైస్‌సర్పంచ్ మహేష్ తదితరులు నివాళులర్పించారు.

కోకోలో పుదిపట్ల విద్యార్థులదే విజయం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కేంద్రం పుదీపట్లలో గురువారం జరిగిన జిల్లా స్థాయి కోకో క్రీడల్లో పుదీపట్ల విద్యార్థులదే హవా కొనసాగింది సీనియర్ బాలుర విభాగంలోగా పుదుపట్ల మొదటి స్థానం చౌడేపల్లి రెండవ స్థానంలో నిలిచారు. సీనియర్ బాలికల విభాగంలో పుదీపట్ల నిలవగా రొంపిచర్ల తృతీయ స్థానాన్ని సాధించారు. అదేవిధంగా జూనియర్ బాలుర విభాగంలో విజయ వాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం విజయవాడ ఐసిఎస్సి ద్వితీయ స్థానం జూనియర్ బాలికల విభాగంలో ఒకటవ స్థానంలో కుదిపట్ల రెండవ స్థానంలో మేలు పట్ల విద్యార్థులు నిలిచారు. కోకో క్రీడల్లో జిల్లా స్థాయి నుంచి 25 టీంలు పాల్గొన్నారు. ఎంఈఓ కేశవరెడ్డి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పిఈటి రామచంద్రయ్య పాఠశాల కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి గ్రామస్తులు వినోద్ కుమార్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి రాజారెడ్డి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి అభివృద్ధి పనులను సిఎం దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ వాసు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలో చేపట్టే అభివృద్ధి పనులను పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కెపిఎస్ వాసు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు చంద్రగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలకు స్వగ్రామం నారావారిపల్లెకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి డాక్టర్ వాసు చంద్రగిరి లో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉంటూ ప్రజా సమస్యల్లో ప్రధానమైన రహదారి విస్తరణ పనులు గురించి వివరించారు. మంగళవారం చంద్రగిరి ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో వ్యాపారస్తులు స్థానికులతో కలిసి పట్టణ అభివృద్ధి కమిటీ ఆత్మీయ సమావేశంలో చర్చించిన విషయాలను తెలియజేశారు. చంద్రగిరి కొత్తపేటలో గల పురాతన బ్రహ్మం గారి ఆలయ కోనేరు మరమ్మత్తు, అలాగే పాతపేట శ్రీ కోదండరామస్వామి ఆలయ అభివృద్ధి ప్రాంగణంలో గల కోనేరు, ప్రధానంగా గోవింద ధామం, శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటును గురించి ప్రత్యేకంగా వివరించారు. గోవిందధామం పనులకు సంబంధిత రైతులు నుండి స్థల సేకరణ చేయాల్సి ఉంటుందని తెలపగా అవసరమయ్యే నిధుల విషయం ముఖ్యమంత్రి ప్రస్తావించినట్లు తెలిసింది. ఇప్పటివరకు ఎలాంటి విరాళాలు సేకరించలేదని రైతుల నుండి భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు అవసరమైన నిధులను గురించి ఆలోచిస్తున్నామని ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిసింది. సొంత చంద్రగిరి మండలానికి చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదన్న ప్రజల నానుడికి ఎమ్మెల్యే పులువర్తి నాని ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి ఆ అపవాదులను తొలగించే పనిలో నాని నిమగ్నమై ఉన్నారు. చంద్రగిరిలో నిరుద్యోగ యువతకు ఇండస్ట్రియల్ పార్క్, టూరిజం అభివృద్ధి లాంటి కార్యక్రమాలకు కావాల్సిన నిధులను ముఖ్యమంత్రి ఉదారంగా అందించి అభివృద్ధిలో పాత్రులు అవుతారని ప్రజలు ఆశిస్తున్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలేకి సిపిఐ, డిహెచ్‌పిఎస్ ఘన నివాళి

విశాలాంధ్ర-చిత్తూరు: మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం చిత్తూరు నగరంలోని పిసిఆర్ సర్కిల్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు కె.మణి, బి.కుమారి, పూలహారం వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, సిపిఐ నగర కార్యదర్శి వి.సి.గోపీనాథ్, డి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు వి.దామోదరం, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి టి.సి.మహేష్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే.విజయ గౌరీ, నగర అధ్యక్షురాలు బి.కుమారి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రమాదేవి, వి.కోమలావతి, పి.రఘు మాజీ సైనిక ఉద్యోగి ఎస్.వెంకటరమణ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటూ అహర్నిశలు వారి బాగోగుల కోసం వారి అభివున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వెనుకబడిన తరగతుల క్రింది స్థాయి ప్రజలకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసిన మహా పురుషుడు జ్యోతిరావు పూలే అన్నారు. భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా మహిళలకు పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత జ్యోతి రావు పూలే

సతీమణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్తలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: పుత్తూరు గ్రామానికి చెందిన తులసి జయంతి సందర్భంగా వారి తల్లిదండ్రులు ఉషారాణి, షణ్ముగం గురువారం అన్నదానం నిర్వహించారు. ఇదే విధంగా ప్రతి ఏడాది అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టి.మునస్వామి, రమణ, వెంకటరమణ, జై చంద్ర, భీమారావు, లక్ష్మీపతి సోము, గుర్రప్ప బాబు తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ.69.17 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ.69,17,185 ఆదాయంగా సమకూరినట్లు ఉప కమిషనర్ ఆలయ ఈవో ఏకాంబరం తెలిపారు. బుధవారం బోయకొండపై 57 రోజులకు గాను నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా నగదుతో పాటు 38 గ్రాముల బంగారం 350 గ్రాముల వెండి వివిధ దేశాలకు చెందిన కరెన్సీని భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. వీటితోపాటు రణభేరి గంగమ్మ హుండీ ద్వారా రూ.45,844 ఆదాయంగా సమకూరిందన్నారు. మదనపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శశి కుమార్, ఆలయ అధికార, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

అలారం తాళాలతో నేరాలు అదుపు

విశాలాంధ్ర-చౌడేపల్లి: అలారం పాలాలతో నేరాలు అదుపులోకి వస్తాయని ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు గురువారం స్థానిక హనుమాన్ సేట్ జువెలరీస్ వద్ద అలారం తాళాలపై దుకాణదారులు గృహదారులకు అవగాహన కల్పించారు. దుకాణాలు గృహాలకు ఈ తాళాలు అమర్చడం వల్ల గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి పగులగొట్టే ప్రయత్నం చేస్తే అలారం మోగుతాయని అన్నారు. చుట్టుపక్కల వారు వెంటనే అప్రమత్తమై తమకు సమాచారం అందించాలన్నారు. అలారం తాళాలు కావలసినవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పట్టణంలోని దుకాణదారులు పాల్గొన్నారు.

9న జిల్లా పెన్షనర్ల పాలకవర్గ సమావేశం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా పెన్షనర్ల పాలకవర్గ సమావేశం వచ్చే నెల తొమ్మిదో తేదీన నిర్వహించినట్లు సంఘ నేత నాగరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని పెన్షన్స్ భవనంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో హెల్త్ కార్డులు లైఫ్ సర్టిఫికెట్లు తదితరు అంశాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి సంఘ సభ్యులు, పెన్షనర్లు హాజరు కావాలని తెలిపారు.

అన్ని దానాల కంటే రక్తదానం మిన్న

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్సిసి సంయుక్తంగా సిమ్స్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో గురువారము మెగా రక్తదాన శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయండి ఒకరికి జీవితాన్ని ఇవ్వండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్, గణిత శాస్త్ర అధ్యాపకుడైన డాక్టర్ ధనంజయ రెడ్డి తన జీవితకాలంలో రక్తదాతగా 25వ సారి రక్తదానం చేసి విద్యార్థులందరికీ స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో అర్హత కలిగిన 21 మంది రక్త దాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సి.ఎన్.లతా, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ రఘు, డాక్టర్ బాబు, కార్తీక్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు సహకారాన్ని అందించారు.

జనవాణిలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తిరుపతి: మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను ఆరణి శ్రీనివాసులు స్వీకరించారు. వినతులను స్వీకరించడమే కాకుండా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. శుక్రవారం కూడా జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, న్యాయవాది గాలి శ్రీనివాసులు, నైనార్ శ్రీనివాస్, రాయల వంశీ, బాబ్జీ, సునీల్ చక్రవర్తి, సాని శ్రీనివాస్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రఘురామరాజును కలిసిన ఎమ్మెల్యే, టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామరాజును గురువారం రేణిగుంట విమానాశ్రయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వరరాజు కలిసి స్వాగతం తెలియజేసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాల గురించి చర్చించారు.

సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించి సాధారణ కాన్పులకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-పలమనేరు: సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించి సాధారణ కాన్పులకు అవకాశం కల్పించాలని పలమనేర్ మెడికల్ ఆఫీసర్ నిరంజన్ కుమార్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా బుధవారం పలమనేర్ పట్టణంలోని కాకా తోపు యూపీ ఎస్సీ సెంటర్ నందు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సిబ్బందికి, అంగనవాడి టీచర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లకు సాధారణ కాన్పుల విషయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిరంజన్ కుమార్ మాట్లాడుతూ సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించి సాధారణ కానుపులు జరుగుతున్నట్లు క్షేత్రస్థాయిలో మొదటి నుండి డాక్టర్ చెకప్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేసే పౌచికాహారాన్ని క్రమము తప్పకుండా తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండేటట్లు పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా గర్భవతులు బాలింతలు ఎప్పటికప్పుడు డాక్టర్లు ఇచ్చే సలహాలు సూచనలు తీసుకుని సాధారణ కాన్పుకోసం ప్రభుత్వాసుపత్రుల్లోనే చేయించుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల తల్లిదండ్రులు చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడానికి వీలు లేకుండా అవగాహన కల్పించాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు తొందరపాటు నిర్ణయాలు వలన బాల్య వివాహాలు చేసిన యెడల ఆడపిల్లలకు గర్భాధారణ సమయంలో కష్టమవుతుందని తెలిపారు. అలా చేయడం వలన ఆడపిల్లలు, శారీరకముగా, మానసికముగా ఎదగకుండా బలహీనులుగా ఉండడంతో పాటు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చుట్టుపక్కల పరిసరాల్లో నీళ్లు నిలవకుండా అందులో వ్యర్థాలు పడకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటి బయట లోపల ఉన్న నీళ్ల తొట్టెలు, బిందెలపై మూతలు అమర్చాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, దోమ కాటుకు గురికాకుండా, ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు తీసుకోవాలన్నారు.

నారా రామమూర్తినాయుడుకు శాసనసభ్యులు బొజ్జల నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామమూర్తి నాయుడుకు గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. నారా రామమూర్తి నాయుడు దశ దిన కర్మ క్రియలు నారావారిపల్లెలో జరిగాయి. ఈ కర్మక్రియలకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా రామమూర్తినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి... ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

చిత్తూరులో కానిస్టేబుల్ దాష్టీకం

విశాలాంధ్ర-చిత్తూరు: మద్యానికి బానిసైన ఓ కానిస్టేబుల్ మద్యానికి డబ్బులు ఇవ్వలేదన్న నెపంతో కన్నతల్లి అని కూడా చూడకుండా దాడి చేయడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ తల్లి గురువారం మృతి చెందింది. చిత్తూరు నగరంలోని రోసి నగర్ లో నివసిస్తున్న వసంతమ్మ కుమారుడు శంకర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల గంగాధర నెల్లూరు నింద్ర పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ సస్పెండ్ అయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో ఉంటున్న అతను మద్యానికి బానిస అయ్యాడు. బుధవారం మద్యం కోసం తల్లిని డబ్బులు అడగగా ఆమె నిరాకంచడంతో దాడి చేశాడు. కన్నతల్లిని కూడా చూడకుండా కాలితో ఆమెను తన్నడంతో ఆమె కింద పడి తీవ్రంగా గాయపడింది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు వసంతమ్మను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. దీనిపై చిత్తూరు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-తిరుపతి: జ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మాత్యులు ఎస్.సవిత ఆధ్వర్యంలో తిరుచానూరు సమీపంలో గల ప్రైవేట్ హెరీటల్ నందు జ్యోతిరావ్ పూలే పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే సేవలు ఆదర్శనీయం, చిరస్మరణీయం అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అడుగుజాడల్లో నడుస్తూ బిసిల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి కురబకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ట్యాక్సీ రథసారథులు సుమారు 100 మంది మంత్రి ని కలిసి దుశాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి వినతిపత్రం అందజేశారు. తిరుమల కొండపైన కనకపీఠం ఏర్పాటు చేయాలని, తిరుపతిలో కురబ భవన నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని, తిరుపతి ప్రధాన కూడలిలో ఏదో ఒకచోట కనకదాసు విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని, సంఘం తరపున మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుమలలో కనకపీఠం కొరకు ఏర్పాటుకు కృషి చేస్తానని తిరుపతిలో ఏర్పాటు కలెక్టర్ తో, ఉన్నతాధికారులతో మాట్లాడి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లూరు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డెప్ప, యూత్ అధ్యక్షులు రుయా మల్లి, నగర అధ్యక్షులు హరినాథ్, జిల్లా కార్యదర్శి రమేష్, ఆదినారాయణ, పోతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రఘురాం, శంకరయ్య, శ్రీనివాసులు, రెడ్డిశేఖర, రెడ్డి సుధాకర, చంద్ర పాల్గొన్నారు.

పలమనేరులో ఘనంగా జ్యోతిరావ్ పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పలమనేరు: సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకలను పలమనేరులో ఘనంగా నిర్వహించారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు జ్యోతిరావు చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కురవ సంఘ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, బిసి నాయకులు రవి తదితరులు జ్యోతిరావ్ పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్బిసి కుట్టి, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఖాజా, నాగరాజు, హరి, గిరిధర్, లోకేష్ ఆచారి, భాస్కర్ యాదవ్, హరీష్, రామకృష్ణ, సుబ్బయ్య, పురుషోత్తం, అస్లాం, రఘు తదితరులు ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బా పూలే

విశాలాంధ్ర-చిత్తూరు: బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతి బాపూలే వర్ధంతి సందర్భంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ నందు మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూమహాత్మా జ్యోతి బా పూలే భారతీయ సామాజిక కార్యకర్త అని అంటరానితనం , కుల వ్యవస్థ నిర్మూలన , మహిళలు అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడం లో ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. విద్య లో పలు సంస్కరణ లకు శ్రీకారం చుట్టిన మహనీయుడని, స్త్రీలకు ఆత్మనిర్బర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పన కు కృషిచేశారని కొనియాడారు. సామాజిక తత్వవేత్త ఉద్యమ కారుడైన జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11 న మహారాష్ట్రలోని సతారా జిల్లా లో వ్యవసాయ కుటుంబంలో జన్మించి 1890 నవంబర్ 28న తుది శ్వాస విడిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష,సిపిఓ సాంబశివా రెడ్డి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పలమనేరు: బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసంపోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమ కారుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నాయకులు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్త్రీలకు విద్య ఎందుకు అంటున్న రోజుల్లో స్త్రీల కోసం పాఠశాలను ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని నాయకులు ప్రశంసించారు. విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండి సుధా, మురళీ క్రిష్ణ, విశ్వనాథ్ రెడ్డి, నవీన్ కుమార్, హైదర్, రహీం బాషా, హేమంత్ కుమార్, రెడ్డెప్ప రెడ్డి, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

అసలైన సత్యశోధకుడు 'మహాత్మా పూలే'

- తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ సంస్కృతిలో వేళ్లూనుకుపోయిన కులవ్యవస్థను, అంటరానితనం అనే జాడ్యం నుంచి సమాజాన్ని కాపాడి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి తన అనుచరుల సాయంతో గొప్ప సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టిన అసలైన సత్య శోధకుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు కొనియాడారు. మహాత్మా జ్యోతీరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం భారతీయ సమాజంలో అగ్ర కులాల కబంధ హస్తాలలో బానిస బ్రతుకులు అనుభవిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి, వారికి సమాజంలో అందరితో సమానంగా జీవితాలను అనుభవించడానికి ఎన్నో సాంఘిక ఉద్యమాలను నడిపిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితోనే తెలుగుదేశం పార్టీ బిసి లకు అండగా నిలిచిందని, నాటి యన్టీఆర్ గారితో మొదలుపెట్టి, నేడు చంద్రబాబు నాయకత్వంలో బిసి లను అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడపటానికి తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి యం.యస్.రెడ్డి, ఉపాధ్యక్షుడు పేట బాలాజీ రెడ్డి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, టి.ఎన్.టి.యు.సి. శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, శివారెడ్డి, సునీల్, కృష్ణమూర్తి, శేఖర్, రమేష్, మునిరాజా రెడ్డి, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోట: కోట మండలం కొత్తపట్నం పంచాయతీ యమదిన్నెపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడికి గూడూరు శాసనసభ్యుడు పాసిం సునీల్ కుమార్ పదివేలు ఆర్థిక సాయాన్ని గురువారం స్థానిక టిడిపి నాయకులు కొమారి వెంకయ్య గౌడ్ ద్వారా అందజేశారు. రెండు రోజుల క్రితం యమదిన్నె పాలెం గిరిజన కాలనీకి చెందిన ఈటిపాకుల రమేష్ కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది దీంతో సర్వం కోల్పోయిన రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ పదివేల రూపాయల ఆర్థికసాయన్ని అందచేశారు.ఈ సందర్భంగా రమేష్ కుటుంబం ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రెడ్డప్ప ఎంపీడీవో బాలాజీ మండల కార్యాలయ సిబ్బంది జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులతో ఘనంగా నివాళులర్పించారు ఎంపీపీ రెడ్డప్ప మాట్లాడుతూ భారతదేశానికి మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఎనలేనివని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీ జీ.డి.బాబు, బిసి నాయకులు శ్రీబాగా రెడ్డి, ఎంపీడీవో బాలాజీ, మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి, ఉపాధి హామీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, గజేంద్ర రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కడివేడు సమీపంలో రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని కడివేడు గ్రామ పంచాయతీ మల్లవ రపు వారి ఖండ్రిగ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో, మోటార్ బైక్ పై ప్రయాణిస్తున్న పార్లపల్లి మాధవ్ (19) అనే వ్యక్తి సంఘటనా స్థలంలో ప్రాణాలు కోల్పోయారు. నవీన్ అనే మరో వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యారు. గూడూరు పట్టణంలో తమ పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఈ దుర్ఘటన జరిగింది. గాయాలపాలైన నవీన్ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మాధవ్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి చేర్చారు. చిల్లకూరు పోలీసువారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు: డిఎస్‌పి

విశాలాంధ్ర-పలమనేరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గురువారం ఉదయం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సును గురువారం పలమనేరు డిఎస్పి డేగల ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ద్విచక్ర వాహనానికి సంబంధించిన రికార్డులు లైసెన్స్ సక్రమంగా ఉండాలన్నారు. అదేవిధంగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగాసైబర్ క్రైమ్ వంటి పై కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా రోడ్డుపై వెళ్లేటప్పుడు రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాల న్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు వేగంగా వెళ్ళకూడదు అన్నారు. విద్యార్థి దశలోనే బాగా చదువుకొని ఉన్నత చదువులకు వెళ్లాలన్నారు. ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులకు కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, గంగవరంసిఐ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయండి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలో లేఅవుట్‌లో అసంపూర్తితో ఇంకా పెండింగ్ ఉన్న ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ పీడీ పద్మనాభం ఆదేశించారు. గురువారం మండలంలోని కోటాగరం పంచాయతీ ఒడ్డుపల్లి లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను హౌసింగ్ పీడీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇండ్లను ఇదివరకే 100 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ అవకాశం లబ్ధిదారులకు వచ్చే నెల డిసెంబర్ లోపు ఇండ్లను పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శ్రీధర్, వర్క్ ఇన్స్పెక్టర్లు గీత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతల నిర్మూలనకు పూలే కృషి

– ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర- తిరుపతి : సమాజంలో అసమానతల నిర్మూలనకు మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు, నిమ్న కులాల ప్రజలకు ఎదురయ్యే సాంఘిక దుశ్చర్యలపై జ్ఞానోదయాన్ని కల్పించేందుకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన పాటుపడ్డారన్నారు. పూలే భార్య సావిత్రిభాయి 1851వ సంవత్సరంలో బాలికలకోసం ఒక పాఠశాలను నెలకొల్పి. ఆ పాఠశాలలోని విద్యార్థినులకు తానే పాఠాలను బోధించారన్నారు. భారతదే శంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా పూలే గుర్తింపు పొందారని వివరించారు. నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) వై. లక్ష్మీనరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, పిహెచ్ జానకిరామ్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, జనరల్ మేనేజర్లు వెంకట రాజు, ప్రసాద్, రామచంద్ర రావు, శోభావాలంటీనా, కృష్ణా రెడ్డి, మురళి, సురేంద్రరావు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు చలపతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నదీ హారతికి తరలి రండి : ఈవో బాపిరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఈ నెల 30వ తేదీ శనివారం రాత్రి 7గంటలకు నిర్వహించే స్వర్ణముఖి నదీ హారతికి భక్తులు తరలి రావాలని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జలహారతి సందర్భంగా స్వర్ణముఖినదికి కలశ పూజలు, ధూప, దీప నైవేద్యాలు, మహాదీపారాధన చేస్తామన్నారు. ఈ జలహారతిలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని బాపిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను తరలించేందుకు ఏర్పాటు చేసిన చెత్త తరలింపు కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య గురువారం తనిఖీ చేసారు. నగరంలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తరలించేందుకు న్యూ బాలాజి కాలని, వినాయక సాగర్ వద్ద చెత్త తరలింపు కేంద్రాలను (గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్) ఏర్పాటు చేశారు. వినాయక సాగర్ వద్ద ఉన్న కేంద్రాన్ని గురువారం కమిషనర్ ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి పరిశీలించారు. ఎన్ని వాహనాలు వస్తున్నాయి? ఒక్కో వాహనంలో ఎంత చెత్త వస్తోంది? వాహనాల కండిషన్ తదితర విషయాలను పరిశీలించారు. డ్రైవర్లు, సిబ్బంది హాజరు నమోదు, వాహనాల రాకపోకలు రిజిస్టర్ ను పరిశీలించారు. అంతక ముందు నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశమై రెండు కేంద్రాల్లో ఎన్ని వాహనాలు ఉన్నాయి? తూకివాకం వద్ద గల చెత్త నిర్వహణ కేంద్రానికి రోజూ ఎంత చెత్త తరలిస్తున్నారు, అక్కడ ప్లాంట్స్ నిర్వహణ తదితర విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలని అన్నారు. ప్రతి వీధికి వెళ్లే వాహనాలు నిర్దిష్ట సమయంలో వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేసి, వాహనాలు ఎక్కడెక్కడ వెళుతున్నాయో తెలుసుకునేలా జి.పి.ఎస్. సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎక్కడైనా వాహనం మరమ్మత్తులకు గురైతే వెంటనే మరో వాహనం వెళ్లేలా చూడాలని అన్నారు. అలాగే చెత్త తరలింపు కేంద్రానికి వచ్చే వాహనాల్లో ఎంత చెత్త వస్తోంది, అక్కడ నుండి తూకివాకం కేంద్రానికి కాప్సుల్స్ లో ఎంత తరలిస్తున్నారనేది పక్కగా కంప్యూటర్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుని చెత్త తరలింపు, నిర్వహణ పక్కగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి. ఈ.లు , తదితరులు ఉన్నారు.

చేసే పనిలో నిబద్ధత, క్రమశిక్షణ అవసరం

శ్రీసిటీలో సాహితీ వేత్త కిరణ్‌ప్రభ స్ఫూర్తిదాయక ప్రసంగం

విశాలాంధ్ర- సత్యవేడు : ప్రతిఫలం ఆశించకుండా నిబద్ధత,క్రమశిక్షణతో పనిచేస్తే, మంచి ఫలితాలు వెదుక్కుంటూ వస్తాయని ప్రఖ్యాత 'టాక్ షో' ప్రయోక్త, సాహితీ వేత్త కిరణ్‌ప్రభ పేర్కొన్నారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో గురువారం శ్రీసిటీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన తన సతీమణి కాంతికిరణ్ తో కలసి పాల్గొన్నారు. వారికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘనస్వాగతం పలికి సత్కరించారు.కార్యక్రమంలో ప్రేక్షకులను ఉద్దేశించి కిరణ్‌ప్రభ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సాహిత్యాభిమానులతో తన అద్భుత ప్రయాణాన్ని, అనుభవాలను పంచుకున్నారు. తన తొలినాళ్లను గుర్తు చేసుకుంటూ,తెలుగు సాహిత్యం సంస్కృతిపై తనకున్న మక్కువే తన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. విద్యార్థి రోజుల్లో, తాను చేతితో రాసిన తెలుగు పత్రికను ప్రచురించడం, ఈ గొప్ప ప్రయత్నానికి పునాదిగా నిలిచిందన్నారు. నేడు తన భార్యతో కలిసి సగర్వంగా ప్రపంచవ్యాప్త సాహిత్యాభిమానుల అభిమానాన్ని చూరగొన్న కౌముది ఆన్‌లైన్ తెలుగు మాసపత్రికను నడుపుతున్నామని తెలిపారు.ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు, యువ తరాలకు స్ఫూర్తినిచ్చేలా వారి ఆదర్శవంతమైన జీవిత విశేషాలను 'టాక్ షో' ల ద్వారా తాను ప్రధానంగా వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్త ప్రేక్షకులతో ముడిపడిన టాక్ షో ల వెనుక విస్తృతమైన పరిశోధన, సాధన, ఒక్కో ఎపిసోడ్ కు 25 గంటల శ్రమ దాగి ఉందన్నారు. సాహిత్యం, సినిమా, సామాజిక సమస్యల వంటి అంశాలపై తన ప్రదర్శనలు ఉంటాయన్నారు. అమెరికాలోని ఓ ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో సీనియర్ సైంటిస్ట్‌గా ఉద్యోగం చేస్తూనే, సాహిత్యం మరియు సంస్కృతి పట్ల తనకున్న అభిరుచిని ఎలా సంతృప్తి పరుచుకున్నాడో కిరణ్ ప్రభ వివరించారు. తన ఖాళీ సమయాన్ని ఎలా నిబద్ధతతో సద్వినియోగం చేస్తున్నారో తెలియచేశారు. ప్రవాస భారతీయుల సాంస్కృతిక రాయబారిగా పిలువబడే కిరణ్‌ప్రభ ఇప్పటివరకు దాదాపు 700 మంది ప్రముఖ వ్యక్తుల జీవితాలను వివరిస్తూ 1350 రేడియో టాక్ షోలను నిర్వహించారు. ఖచ్చితమైన పరిశోధన, అంతర్దృష్టి కథనాలకు ఆయన ప్రసిద్ధి చెందాడు.శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. నెల్లూరు, చెన్నై, సూళ్లూరుపేటకు చెందిన సాహితీప్రియులు, ఉద్యోగులు హాజరై, కిరణ్‌ప్రభ,కాంతి కిరణ్‌ల బహుముఖ ప్రజ్ఞను మెచ్చుకుని కార్యక్రమాన్ని ఆస్వాదించారు.ఈ సందర్భంగా ప్రేక్షకులు అడిగిన పలు సందేహాలను కిరణ్ ప్రభ నివృత్తి చేశారు.

వేలూరు మురళి కృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి పరస వెంకటరత్నం

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని శిరసంబేడు గ్రామానికి చెందిన వేలూరు మురళీకృష్ణారెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించగా సమాచారం అందుకున్న మాజీ మంత్రి పరస వెంకటరత్నం ఏలూరు మురళీ కృష్ణ రెడ్డిని పరామర్శించి అతనికి ధైర్యం చెప్పడం జరిగింది. గత కొంతకాలంగా వేలూరు జనార్ధన్ రెడ్డి అనారో గ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. అది తెలుసుకొని మాజీ మంత్రి పరస వెంకటరత్నం కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ అంటే ప్రాణాలైనా ఇచ్చే జనార్ధన్ రెడ్డి మన ముందు లేకపోవడం బాధాకరమని పరసా వెంకట రత్నం తెలియజేశారు. శిరసానంబేడు గ్రామంలో మొట్టమొదటి సారిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవిచ్చిందంటే అది వేలూరు జనార్ధన్ రెడ్డి స్ఫూర్తితోనని మాజీ మంత్రి పరస వెంకటరత్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పనభక భూలక్ష్మి, శేఖర్, గురు నాథం,సుధాకర్‌రెడ్డి,సర్పంచ్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ యాజమాన్య చమురు సంస్థలు సిఎస్ఆర్ నిధులు ఎక్కడ ఖర్చుచేశారో చెప్పండి

– పార్లమెంటులో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వ యాజమాన్య చమురు సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ (సిఎస్ఆర్ నిధులు) ఖర్చు చేసిన వివరాలు ఇవ్వండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎస్ఆర్ కింద గత ఐదు సంవత్సరాల తోపాటుగా ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో చేపట్టిన పనుల వివరాలు తెలుపగలరు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎస్ఆర్ కింద ఏదైనా ప్రాజెక్ట్ పురోగతిలో ఉందా అలా ఉన్నట్లయితే, దాని వివరాలు తెలుపగలరు అంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు పార్లమెంటులో ప్రశ్నించారు. అందుకు సమాదానంగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖా సహాయ మంత్రి సురేష్ గోపి సమాదానం ఇస్తూ ఆయిల్, గ్యాస్ ప్రభుత్వ యాజమాన్య చమురు కంపెనీలు (పి.ఎస్.యులు) కంపెనీల చట్టం, 2013 షెడ్యూల్ ప్రకారం గుర్తించబడిన రంగాలు అయినటువంటి ఆరోగ్య పోషకాహారం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, వృద్ధులు వికలాంగుల సంరక్షణ మరియు పర్యావరణంపై ప్రత్యేక దృష్టి సారించి సిఎస్ఆర్ కార్యకలాపాలను చేపట్టాయని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాలు, ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో చేపట్టిన సిఎస్ఆర్ కార్యకలాపాలకు సంబందించిన వివరాలు తెలియజేస్తూ 2019-20 సంవత్సరంలో రూ.85.13 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 85.26 కోట్లు, 2020-21 సంవత్సరంలో రూ. 31.18 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 31.22 కోట్లు, 2021 -22 సంవత్సరంలో రూ. 27.30 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 27.29 కోట్లు, 2022-23 సంవత్సరంలో రూ. 25.55 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 25.56 కోట్లు, 2023-24 సంవత్సరంలో రూ. 54.34 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 54.04 కోట్లు, 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబందించి రూ. 49.03 కోట్లు కేటాయించగా ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం రూ. 19.12 కోట్లుగా ఉందహాని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎస్ఆర్ కార్యక్రమం కింద కొన్ని ప్రాంతాలలో నిర్దిష్ట ప్రాజెక్టులను చేపట్టాయని, అవి అమలులో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ సిఎస్ఆర్ ప్రాజెక్టులు నిరుపేద పిల్లలకు విద్య, పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడం, మెరుగైన వైద్య సౌకర్యాల ఏర్పాటు, ఆరోగ్య సదుపాయాలలో రోగనిర్ధారణ పరికరాలు, మొబైల్ మెడికల్ వ్యాన్, స్వచ్ఛ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించే కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధికి సహకారం వంటి వివిధ విభాగాలను కవర్ చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఆయిల్, గ్యాస్ రంగ సంస్థలు 2024-25లో కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని వీటికి సంబందించిన సమగ్ర సమాచారం ప్రభుత్వ రంగ ఆయిల్, గ్యాస్ కంపెనీల వెబ్సైటులో నిక్షిప్తం చేయబడ్డాయని ఈ ప్రశ్నకు సమాధానంగా తెలియజేసారు.